మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఓటరు జాబితా ఆధారంగా కంటి పరీక్షలు నిర్వహించాలి

కంటి వెలుగు శిబిరానికి వచ్చేవారి శాతం పెంచాలి: జి కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 3,ప్రభాతవార్త : ఓటరు జాబితా ఆధారంగా 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలి కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్న కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇచ్చారని ఎంత మందికి కంటి పరీక్షలు నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. అద్దాల పంపిణీ సందర్భంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. శిబిరాల నిర్వహణలో ఏర్పడిన సమస్యలపై ఎంహెచ్‌వో ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. కాగా భూత్పూర్ మండలంలో 8 జీపీల్లో వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. అన్నాసాగర్‌లో మొదటి శిబిరం నిర్వహించామని మొత్తం 94మందిని పరీక్షించగా 19మందికి రీడింగ్ అద్దాలను పంపిణీ చేశామని వైద్యుడు రబ్బాని,రాధిక వివరించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చిన అన్ని అద్దాలు పీహెచ్‌సీలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో 60శాతం 18ఏండ్లు పైబడిన వారికి కంటి వెలుగు కింద కవర్ అయ్యారని వైద్యాధికారి రబ్బానీ కలెక్టర్‌కు తెలిపారు. కంటి వెలుగువైద్య శిబిరం ఆవరణలో విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. బాగా చదవాలని సూచించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్,కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్,తాసిల్దార్ చెన్నకిష్టప్ప,హెల్త్ కో ఆర్డినేటర్ రామయ్య ఉన్నారు.

అన్నాసాగర్‌లో కంటి వెలుగు
వైద్య శిబిరాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో.. దేశానికే దిక్సూచిగా తెలంగాణ పథకాలు..

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన..

దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చి తెలంగాణ సంక్షేమ పథకాలను అధ్యయనం చేస్తున్న పాలకులు..

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..

పాత, కొత్త సూగూరు గ్రామల నుండి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక..

వనపర్తి ప్రతినిధి,మార్చి 03 ప్రభాతవార్త: 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దేశానికే దిక్సూచిలా తెలంగాణ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో పెబ్బేరు మండలం కొత్త సూగూరు, పాత సూగూరు గ్రామాలకు చెందిన 60మంది సాగర సంఘం సభ్యులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వర్తమానం, భవిష్యత్ అంతా బీఆర్ఎస్సేనని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని గుర్తు చేవారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చి తెలంగాణలో అమలవుతున్న పథకాలను, ప్రాజెక్టులను ఆయా రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు అధ్యయనం చేస్తున్నారని మంత్రి పేర్కన్నారు. కాళేశ్వరం ఎత్తిపోత, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, పల్లెప్రకృతి వనాలు, ఇంజనీర్లు, మేదావులు సామాజిక వేత్తలను ఆకర్షిస్తున్నాయని మంత్రి గుర్తు చేశారు. రైతు బంధు, రైతు భీమా, ఉచితంగా 24గంటల కరెంటు వంటి పథకాలు వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే నడుస్తున్నారని రేపు భారతదేశం కూడా కేసీఆర్ ను అనుసరించబోనున్నదని గురునత చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు పరుశురాం, సూగూరు సర్పంచ్ వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సాగర సంఘం అధనయక్షులు శేఖర్, అశోక్ సాగర్, రవీందర్ సాగర్ తదితరులు ఉన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో
చేరిన పాత, కొత్త సూగూరు గ్రామాల సాగరులు

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి..

వనపర్తిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,మార్చి 03 ప్రభాతవార్త: ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ పరీక్షల పై సంబందిత శాఖ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనుల మీద సమీక్షిస్తూ, మార్చి 15వ తేదీ నుండి ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నందున అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం 6797, రెండవ సంవత్సరం 6148 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపార. జిల్లాలో 26 పరీక్ష కేంద్రాల ద్వారా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని, ఒక కంప్లెయింట్ స్క్వాడ్ టీమ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీములు, ఒక జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ టీమ్ పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, తహసిల్దార్లు -మిగతా2లో..

సమావేశంలో మాట్లాడుతున్న
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మాయమాటల.. బిజేపిని నమ్మొద్దు..!

గ్యాస్ ధరల పెంపుతో తీవ్ర కష్టాల్లో పేద ప్రజలు..

బిజెపి నేతలు వస్తే గ్యాస్ ధరలు తగ్గించాక ఊరిలో కాలు పెట్టమనాలి

పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా హన్వాడ భారీ ధర్నాలో మంత్రి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 03 ప్రభాతవార్త : కులం, మతం పేరిట రాజకీయాలు చేస్తూ మాయమాటలు చెప్పి బిజెపిని నమ్మవద్దని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు నిత్యం కష్టాలే ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మళ్లీ భగ్గుమన్న గ్యాస్ ధరలపై, పేదలపై కేంద్ర ప్రభుత్వం అమానుషంగా వేస్తున్న గ్యాస్ బండ భారాన్ని నిరసిస్తూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో జరిగిన భారీ నిరసన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మహిళలతో కలిసి నడిరోడ్డుపై వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 450 ఉన్న సిలిండర్ ధరను ఇప్పుడు రూ. 1250 చేశారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను కూడా రాత్రికి రాత్రి పెంచుకుంటూ పోతున్నారని ఇలా అయితే పేదల బతుకులు ఏం కావాలని మంత్రి ప్రశ్నించారు. మహిళా దినోత్సవం వరకు గ్యాస్ ధరలను తగ్గించకుంటే కేంద్రంపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది మహిళలతో ఢిల్లీకి పోయి ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ప్రధాని మోడీ ఇచ్చిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీ, నల్లధనం దేశానికి తిరిగి తీసుకువచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ. 15 లక్షల రూపాయలు జమ చేస్తామనే హామీ నెరవేర్చకుండా మోసం చేశారని, దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్నారని ఆయన విమర్శించారు. సబ్సిడిలు ఎత్తేసి, గ్యాస్ ధరలు పెంచేసి 2014కు ముందు రూ. 400ల వరకు గ్యాస్ ధర ఉండేదని, సబ్సిడిలతో కలిపి ఇంకా తక్కువకే గ్యాస్ లభించేదని మంత్రి తెలిపారు.

ఇప్పుడు సబ్సిడి కూడా ఎత్తేసి రూ. 1250కు గ్యాస్ ధరను పెంచి పేదలపై పెనుభారం మోపుతున్నారని విమర్శించారు. 2014లో రూ. 200లు ఉన్న పింఛన్ రూ. 2016కు పెంచామని, మాతోపాటు అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం రూ. 450 ఉన్న గ్యాస్ ధరను రూ. 1250కి పెంచిందని మంత్రి తెలిపారు. గ్యాస్ ధరలు తగ్గించాకే బిజెపి నేతలను ఊర్లల్లో కాలు పెట్టనివ్వాలని ప్రజలకు సూచించారు. మాయమాటల బిజెపిని బొందపెట్టాలని ప్రజలకు సూచించారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

ఒకప్పుడు ఎంతో వెనుకబాటుకు గురైన హన్వాడ మండల కేంద్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకుపోతున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలో గురుకులాలు రైతు బజార్, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, జిమ్, రోడ్లు, మౌలిక వసతులు కల్పించామని త్వరలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కాలుష్య రహిత లిథియం గిగా పరిశ్రమను తీసుకువచ్చి స్థానికంగా భారీగా ఉపాధి అందించేందుకు ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాల నేతలు అబద్ధపు ప్రచారాలు చేసి యువత పొట్ట కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ లక్ష్మయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజుయాదవ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం..!

గద్వాల ప్రతినిధి,మార్చి03 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లాలో మిగిలి ఉన్న రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ (అంబర్ టౌన్‌షిప్) ప్లాట్‌లను వేలం ద్వారా అమ్మకం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంత తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హరిత టూరిజమ్ హోటల్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్‌ల బహిరంగ వేలం యొక్క అవగాహనా సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని అంబర్‌టౌన్ షిప్,నది అగ్రహారము రోడ్, అలుప్లేక్స్ గ్లాస్ కంపెనీ పక్కన రాజీవ్ స్వగృహ ప్లాట్‌లు మొత్తం 54 మిగిలి ఉన్నాయని, యాక్షన్ ప్లాన్ ప్రకారం అమ్మడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు లేని ఓపెన్ ప్లాట్‌లను ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలో ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 275 నుండి 492 చదరపు గజాల వరకు వివిధ విస్తీర్ణాలలో ప్లాట్‌లు ఉన్నాయని, ఎటువంటి చిక్కులు లేని ఓపెన్ ప్లాట్లను మీ సొంతం చేసుకోవచ్చని చదర పు గజానికి కనీస ధర రూ. 5,500లు ఉంటుందని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని ఓపెన్ ప్లాట్‌లకు మాత్రమే వేలం నిర్వ హించబడుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు వేలంలో పాల్గొనవచ్చని, మొదటి ఫేస్‌లో వేలంలో వేలం అయిన ప్లాట్ల అభివృద్ధి కోసం 3.3కోట్లు విడుదల అయ్యాయని 202 ప్లాట్లలో ఇంటర్నల్ సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఎలక్ట్రిసిటి, అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి అవుతాయని, వీధిలైట్ల కోసం కరెంటు పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటిమని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ నరసింహ, సూపరింటెండెంట్ రాజు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కేసిఆర్ నిధులిచ్చి తెలంగాణ ప్రజలకు చేరువ..

ధరలు పెంచి ప్రజలకు మోడీ దూరం

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

ఇది ఆరంభం మాత్రమే

పెద్ద ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నారాయణపేట ప్రతినిధి,మార్చి 03 ప్రభాతవార్త : కెసిఆర్ ప్రభుత్వం పంచాయతీల అభివృ ద్ధికి నిధులు సాగుబడి కి పెట్టుబడి ఇచ్చి ప్రజలకు దగ్గరవుతుంటే నిత్యావసర సిలిండర్ ధరలు పెంచి మోడీ హయాంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు దూరమవుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నా రు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యం లో మక్తల్,మాగనూరు, కృష్ణ, ఉట్కూర,నర్వ,అమరచింత,ఆత్మకూర్‌కు చెందిన ఎంపిటిసిలు, జడ్పీటిసిలు పార్టీ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ రాస్తారోకోతో దాదాపు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతి పంచాయతీకి పచ్చదనం, తాగునీరు, డంపింగ్ యార్డు, స్మశాన వాటికలు, వీధిలైట్లు, మురుగు కాలువల నిర్మాణం అభివృద్ధి చేస్తున్నారని పండించిన పంటలు, తిండి గింజలను మోడీ ప్రభుత్వం ఇచ్చే 5 కిలోల ఉచిత -మిగతా2లో..

సిలిండర్ ధరలు పెంచి కేంద్రం పేదల నడ్డి విరుస్తోంది..

-గ్యాస్ ధరల పెంపుపై బీఆర్ఎస్ ఆగ్రహం -ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 03 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతిసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాజాగా కేంద్రం భారీగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడంపై ఎమ్మెల్యే మండిపడ్డారు.కేంద్రం గ్యాస్‌సిలిండర్ ధరలను పెంచిన నేపథ్యంలో పార్టీపిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోకలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ధర్నా నిర్వహించి వంటావార్పుచేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శాంతకుమారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్ ధరను రూ.50లు, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.350లకు పెంచిందని గుర్తు చేశారు. నరేంద్రమోడీ మొదటి సారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన తర్వాత తల్లి ఆశీర్వాదం తీసుకోవడం కోసం వెళ్లి సిలిండర్ ధరలు పెంచడం జరగదని తల్లికి మాటిచ్చి కూడా ఎనిమిదేళ్ల పాలనలో రూ.750లు వంట గ్యాస్‌పై ధరలు పెంచి ప్రస్తుతం సామాన్య మధ్య తరగతి ప్రజల పై ఆర్థిక భారం మోపి వారి ఊసురును పోసుకుంటున్న ఘనత నరేంద్రమోడీకి దక్కిందన్నారు. తల్లికి ఇచ్చిన మాటను విస్మరించిన నరేంద్రమోడీ 70కోట్ల మహిళలను అవమానపరిచినట్లేనని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వంపై మహిళలంతా ఏకమై ముక్తకంఠంతో బీజేపీ ప్రభుత్వాన్ని, మోడీ నిర్ణయాలను వ్యతిరేకిద్దామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ రాక్షస పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు సీఎం కేసీఆర్ కంకణ బద్దుడుగా ముందుకు సాగుతున్నారని, దేశ ప్రజానీకం కేసీఆర్ పాలన కోరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు జెడ్పీ చైర్మన్ శాంతకుమారి మాట్లాడుతూ ఉజ్వల స్కీం పేరుతో మాయమాటలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ధరలను పెంచుతున్న తీరును అందరు గమనిస్తున్నారని, ఒక వైపు ఉజ్వల స్కీం పేరుతో మాయమాటలు చెప్పిన బీజేపీ ప్రభుత్వం రోజు రోజుకు భారీగా సిలిండర్ ధరలను పెంచుతుందన్నారు. ఉజ్వల స్కీంలో మోడీ చేతుల మీదుగా లబ్ధిపొందిన మొదటి మహిళా సైతం నేడు సిలిండర్‌ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తుందని ఆమె దుయ్యబట్టారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

పెంచిన గ్యాస్ ధరలకు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే

వంటావార్పు కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధర తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్, వార్ల వెంకటయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 500లు ఉన్న సిలిండర్ ధరను ప్రస్తుతం 1150కి పెంచి పేద మధ్య తరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కె.కేశవులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారెడు శివశంకర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణాజిపి, మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, నాగర్‌కర్నూల్ టౌన్ సహాయ కార్యదర్శి రామస్వామి, గోపి చారి, శేఖర్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో...

సిలిండర్ ధరలను పెంచడం హేయనీయం...

ఎంపీ పోతుగంటి రాములు

వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార క్రమానికి ఎంపీ రాములు హాజరై మా ట్లాడుతూ నిత్యావసర ధరలు పెట్రోల్, డీజీల్ ధరలు పెంచడంతో ఇది వరకే సతమతమవుతున్న పేద ప్రజల పై వంట గ్యాస్ ధరలు పెంచి మరింత భారం మోపం సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఆయన పేర్కొన్నారు. మిత్రుడి కోసం పదే పదే ఆలోచించే మోడీ దేశ ప్రజల గురించి ఒక్కసారి ఆలోచిస్తే వంట గ్యాస్, డిజీల్,పెట్రోల్ గ్యాస్ ధరలు పెరిగేవి కావన్నారు. 2014 లో సిలిండర్ ధర రూ.50లు పెంచినప్పుడు రోడ్డెక్కి ధర్నా చేసిన ప్రస్తుత కేంద్ర మంత్రి స్మృ ఇరానీ ఇప్పుడు రూ.750 పెంచినందుకు మహిళలు ఆందోళనలు, నిరసనలు చేస్తుంటే ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మోడీ అసమర్థ పాలనలో తిరిగి కట్టెల పొయ్యిలపై వండుకునే రోజులు రానున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను కార్పొరెట్ వ్యక్తులకు, ఆదానికి దారదత్తంగా కట్టబెడుతున్న మోడీకి బుద్ధి చెప్పాలంటే కేసీఆర్ బీఆర్ఎస్‌కి 2024 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లుగానే దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి దేశ వ్యాప్తంగా గెలిపించుకొని కేసీఆర్‌ని ప్రధాని చేసుకోవాలని దేశ ప్రజలందరు ఆశిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వట్టెపు బాలయ్య, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి, రామునాయక్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వార్త విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.
విలేకరులు కావాల్సిన ప్రాంతాలు
నారాయణపేట జిల్లా :
నారాయణపేట టౌన్,రూరల్, క్రైం,ధన్వాడ, మరికల్, మక్తల్‌మండలం,రూరల్,
మాగనూరు,ఊట్కూరు,కృష్ణ, నర్వ,కోస్గి, రూరల్ టౌన్, దామరగిద్ద, మద్దూర్, కొత్తపల్లి
అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి
ఇంటర్వ్యూ తేదీ:
తేదీ: 6.03.2022 (సోమవారం) ఉదయం 11 గం.కు
నారాయణపేట ఆఫీస్‌లో
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
సెల్ : 9912570490,8247274501

సాంస్కృతి సంపద్రాయాలను కాపాడుకుందాం..

వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:సాంస్కృతి సంపద్రాయాలను కాపాడుకొని భావి తరాలకు అందిద్దామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత కార్యాలయంలో ముందస్తు హోలీ సంబురాల్లో భాగంగా గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పోచమ్మ తాండకు రూ.10వేలు, సిలోనిబావితాండకు రూ.10వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నాయకులు పంతులనాయక్, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, చంద్రశేఖర్, కొండలుయాదవ్, జగన్, వెంకటయ్య, మల్లయ్య, రమేష్‌గౌడ్, తిరుపతయ్య, తిరుపతయ్య, సాల్యానాయక్, తదితరులు ఉన్నారు.

పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు:రిమాండ్‌కు తరలింపు

వెల్దండ,మార్చి03 ప్రభాతవార్త:వెల్దండపోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబులుగా విధులు నిర్వర్తిస్తున్న సీ.వెంకటేష్, కృష్ణయ్యలు గురువారం బ్లూకోర్టు విధుల్లో భాగంగా ఆకృతిగార్డెన్ వద్ద రాత్రి7.30గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు కేకలు,ఈలలు వేస్తూ ఎదురు పడ్డారు. పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు ఈలలు వేస్తున్న వారిని ప్రశ్నించగా.. మీరెవరని దురుసుగా మాట్లాడి పోలీసులపై చేయి చేసుకున్నారు. విధుల్లో ఉన్న వెంకటేష్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులు పెద్ది శివ కుమార్, వడ్యవత్ శ్రీనివాస్‌నాయక్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీని వాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కంటోనిపల్లి గ్రామానికి చెందిన పెద్ది శివకుమార్ హైదరాబాద్‌లోని సిటి ఆర్ముడు రిజర్వు పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా, జ్యోత్యతాండకు చెందిన వడ్యవత్ శ్రీనివాస్‌నాయక్‌లు స్థానికంగా రైస్ మిల్లు వ్యవహారం చూసుకుంటారు. ఇద్దరు స్నేహితులు కావడంతో మద్యం మత్తులో ఉండి బ్లూకోర్టు విధుల్లో ఉన్న కానిస్టేబుల్స్ దాడి చేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీసులపై దాడులకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి...

వెల్దండ,మార్చి03 ప్రభాతవార్త:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్‌తో పాటు స్థానిక నాయకులు, మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌పై తన తల్లికి ఇచ్చిన మాటలకు ప్రధాని మోడీ కట్టుబడి ఉండాలని, ఇచ్చిన వాగ్దానాన్ని నేడు మరిచి ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డీ విరుస్తుండటంతో పాటు తల్లికి ఇచ్చిన వాగ్దానాన్ని మరిచిపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దార్లకుమార్, పత్యనాయక్, ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు కాడూరాం, కృష్ణారెడ్డి, జంగయ్య, బాల్ లక్ష్మయ్య, ప్రభాకర్, శంకర్, దేవేందర్, ప్రసాద్, ఆనంద్, గజిని శ్రీను, బాలకృష్ణ, బాల్ జంగయ్య, అలీ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాటేపల్లి జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలి

ఇటిక్యాల,మార్చి03 ప్రభాతవార్త:హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాటేపల్లి జనార్ధన్‌రెడ్డిని గెలిపించుకుని ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సహకారంతో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందని తెలంగాణ పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిమ్మప్ప, తెలంగాణ ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. రమేష్‌కుమార్ ఉపాధ్యాయులను అభ్యర్థించారు. శుక్రవారం మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ విద్యాలయం, వీరాపురం ఉన్నత పాఠశాలలను సందర్శించి మార్చి 13న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాటేపల్లి జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలని బ్యాలెట్‌లో సీరియల్ నంబర్ 7కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఒక్క తాటిపైకి వచ్చి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కాటేపల్లి జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులను వారు కోరారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి:బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

ఇటిక్యాల,మార్చి 03 ప్రభాతవార్త : ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలకు ఒక్కరోజు ముందు కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండు విధాలుగా గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిన తీరుకు నిరసనగా పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మహళలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైఠాయించి గ్యాస్ సిలిండర్లను రోడ్డుపై ఉంచి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నరెంద్రమోడీ పాలనలో లెక్కలేనిసార్లు విపరీతంగా గ్యాస్ ధరలు, డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య, పేద ప్రజలు నడ్డి విరుస్తుందని కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. నిరసన కార్యక్రమంలో జోగులాంబ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, పార్టీ నాయకులు ఈరన్న, వేణుగోపాల్‌నాయుడు, రాగన్న, లక్ష్మన్న, లోకారెడ్డి, బ్రహ్మేశ్వంనాయుడు, నడిపన్న, సోలన్న, ప్రభుదాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంచలింగాల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

మక్తల్,మార్చి 03 ప్రభాతవార్త : పంచలింగాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా రుక్సానాబేగం, డీఈఓగా నవీన్‌కుమార్, ఎంఈఓగా మహేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా అర్చన, పాఠ శాల ప్రధానోపాధ్యాయులుగా శిశికు మార్, ఉపాధ్యాయులుగా కీర్తి, శిరీష, బిందు, సుమశ్రీ, వైష్ణవి కుశలత, శ్వేత ప్రశాంత్, శివకుమా ర్, వెంకటేష్, పీఈటీగా మనోహర్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ మహదేవప్ప, జడ్పీహెచ్ఎస్ కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భీంరెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, ప్రహ్లాద్, జైపాల్, రాజు,గ్రామస్తులు కంపిలి వెంకటప్ప, హనుమంతు, అంజమ్మ, రేణుక పాల్గొన్నారు.

దేవరకద్రలో స్వయంపరిపాలన దినోత్సవం

దేవరకద్ర,మార్చి 03 ప్రభాతవార్త: దేవరకద్రలోని సివిరామన్ ప్రవేటుపాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేశాధారణలో పాఠాలు బోధించిన తీరు అందరిని ఆకట్టుకొంది. ఈ కార్యనకమంలో డీఈఓగా అభినవ్, యంఈఓగా రాహుల్, ప్రిన్స్ పాల్‌గా నందిని, వైస్ ప్రిన్స్‌పాల్‌గా కీర్తనలతో పాటు దాదాపు 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యాబోదనలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ జోభిధామస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలకు పెనుభారం

● రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ బద్ధంగా పని చేయడంలేదు ● సమావేశంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద

ఇటిక్యాల,మార్చి03 ప్రభాతవార్త:ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలకు ఒక్కరోజు ముందే కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్దకు ఆమోదానికి పంపిన పలు బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ బద్ధంగా పని చేయడం లేదని ఢిల్లీ అధికార ప్రతినిధి,మాజీ ఎంపి మంద జగన్నాథం మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని కొండేరు గ్రామం లోనిఆయన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌తో కలిసి సమావేశంలో ఢిల్లీ అధికార ప్రతినిధి , మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలలో ఎన్నికలు జరిగే సమయంలో గ్యాస్ ధరలు పెంచకుండా ఫలితాలకు ముందు రోజు గ్యాస్ ధరలపై రెండు రకాలుగా 300.50 రూపాయలు ప్రకారం గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని ఈ పెంపుతో సామాన్యుల జీవన విధానాలు పెనుభారంగా మారుతున్నాయని అలాగే నిత్యావసర ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయని తొమ్మిదేళ్లుగా బిజెపి ప్రభుత్వం పాలనలో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. చమురు సంస్థలకు అప్పజెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణ చేపట్టకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాల వల్ల విసిగిపోయారని తగిన సమయంలో ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల వల్ల రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం లేదని కేంద్రం ఆదేశాల ప్రకారం రాష్ట్ర గవర్నర్ నడుచుకుంటుందని తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి, పరుగులు పెట్టిస్తుందని దేశమంతటా ప్రజలు తెలంగాణ పాలనవైపు చూస్తున్నారని దేశ వ్యాప్తంగా రాబోయే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కీలక శక్తిగా మారబోతుందన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి మంద శ్రీనాథ్, రామిరెడ్డి, వీరన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీ అధికార ప్రతినిధి,మాజీ ఎంపి మంద జగన్నాథ్

పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలి:ఎమ్మెల్యే

వెల్దండ, మార్చి 03 ప్రభాతవార్త:పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కళలను నేరవేరుస్తూ ఉన్నత స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి అధ్యక్షతన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుమతులు ఇచ్చారని, అప్పటి సర్పంచ్ భూపతిరెడ్డికి సమాచారమివ్వడంతో స్థలాన్ని ఎంపిక చేయడంతో కళాశాల నిర్మాణం పూర్తైందని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొట్ట మొదటి కళాశాలను వెల్దండలోనే నిర్మించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కేటాయిస్తుందన్నారు. కల్వకుర్తికి పాలిటెక్నిక్ కళాశాలను తీసుకొని రావడానికి కృషి చేస్తున్నానన్నారు. విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నతంగా చదివి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, వైఎస్ఆర్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డితో పాటు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ మీటర్ల రీడర్స్

మక్తల్,మార్చి03 ప్రభాతవార్త:విద్యుత్‌మీటర్ రీడర్స్ స్థానిక ఎమ్మెల్యేను శుక్రవారం కలిసి వారికున్న సమస్యల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రలోని తమ ప్రియతమ ముఖ్యమంత్రిక ఇష్టమైన ప్రభుత్వ సంస్థలలో విద్యుత్ సంస్థ మొదటిది అలాంటి విద్యుత్ సంస్థలలో ఆదాయ రాబడికి అతి ప్రధానమైన వారు ఈ మీటర్ రీడర్స్ ప్రతినెల కేవలం 15 రోజులు మాత్రమే పనిచేసి మిగతా రోజులు పని కల్పించకుండా శ్రమ దోపిడికి గురవుతున్నామన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా గత 20 సంవత్సరాలకు పైగా చాలీ చాలని జీతాలతో పని చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ విద్యుత్ సంస్థలలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న మమ్మల్ని మర్చిపోవడం మా జీవితాలను బుగ్గిపాలు చేయడం లాంటిది. కావున ప్రభుత్వం ఇప్పుడు సేకరిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జాబితాలలో మాకు స్థానం కల్పిస్తూ మా జాబితాను కూడా చేర్చాలని అందుకుగాను జిల్లాలో ప్రధానమైన ఎమ్మెల్యేలలో మీరు ఒకరని అన్నారు. ఇందుకుగాను ఎమ్మెల్యే మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా సీఎంకు సంస్థల సిఎండిలకు విన్నవించి న్యాయం జరిగేలా చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జుట్ల ఆనంద్, ఉపాధ్యక్షులు రాకేష్, వహీద్ , బలరాం, కార్యవర్గ సభ్యులు మునిరామ్, తిమ్మప్ప, సతీష్, మహబూబ్ అలీ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ మీటర్ల రీడర్లు

గండీడ్‌లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం..

గండీడ్,మార్చి 03 ప్రభాతవార్త : కొమిరెడ్డిపల్లి గ్రామం, గండీడ్ మండలంలో మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు టి. రామ్మోహన్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఏఐసిసి అధ్యక్షులు, ఎంపి రాహుల్‌గాంధి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో చేపట్టిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి, టిపిసిసి సెక్రటరీ హాత్ సే హాత్ జోడో పరిగి ఇంఛార్జి సంజీవ్ ముదిరాజ్, గండీడ్ మండలం, కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలను, నేడు బిఆర్ఎస్, బిజెపి పాలనలో చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వములో సొంత ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, 2 లక్షల ఏకకాల రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, ఆరోగ్య శ్రీలో 5 లక్షల వరకు ఉచిత వైద్యం, గ్యాస్ సిలిండర్ రూ. 500లు ఇద్దరు వృద్ధులు ఉంటే రూ. 5000ల ఆర్థిక సహాయం లాంటి ప్రజా సంక్షేమ పథకాలు తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. నర్సింహరావు, కెఎం నారాయణ, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, జితెందర్‌రెడ్డి, జి. పుల్లారెడ్డి, ఎంపిటిసిలు రాధ వెంకటేష్, బాలయ్య, విజయలక్ష్మి కృష్ణ, వెంకట్రామిరెడ్డి, నాయకులు ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, ఆశిరెడ్డి, సి.మన్నెపురెడ్డి, ఉపసర్పంచ్ బదుల రాజు, ఆశన్న, వెంకటయ్య, పులిందర్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, ఇమ్రాన్, శరణప్ప, రాములు, కురుమయ్య, వెంకటయ్య, సతీష్, శేఖర్‌గౌడ్, వెంకటయ్య, శ్రీశైలంయాదవ్, బడ్డుల శ్రీశైలం, భాస్కర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

హాస్టల్‌ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

మక్తల్,మార్చి 03 ప్రభాతవార్త : పట్టణంలోని ఎల్లమ్మకుంట ఎంజెపి మహాత్మా జ్యోతిరావుపూలె హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం సందర్శించారు. హాస్టల్లో నెలకొన్న పలు సమస్యలను తెలుసుకున్నారు.హాస్టల్లో తాగడానికి, స్నానం చేయడానికి ఇతరత్రా అవసరాలకు నీళ్లు రావడం లేదని అన్నారు. దోమలు, పురుగుల అన్నం, నీళ్లు రావడం వలన విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే తల్లిదండ్రులు సొంత ఊరికి తీసుకువెళ్లి ఆరోగ్యం బాగు చేయించే పరిస్థితి నెలకొందన్నారు. అలాగే దొడ్డు బియ్యంతో కూడిన అన్నం, ఉడికీ ఉడకని అన్నంతో పాటు ఒక్కోసారి ఉడకని కూరగాయలతో వడిస్తున్నారని వాపోయారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని నెలకోసారి హెల్త్ చెకప్ చేయించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. హాస్టల్ పరిశీలనలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటి సభ్యులు కెఎం మహెందర్, అక్షయ్‌కుమార్, మండల నాయకులు శరత్‌కుమార్‌గౌడ్, మల్లీశ్వరి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు

మూసపేట,మార్చి 03 ప్రభాతవార్త : మూసపేట మండల పరిధిలోని వేముల స్టేజీ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధర పెరుగుదలపై వంటవార్పు కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు అనేకసార్లు గ్యాస్ సిలిండర్ ధర పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని తెలిపారు. పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి రోజు ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటైందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల రైతుసంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు స్వరూప, చంద్రశేఖర్, భాస్కర్‌గౌడ్, వన్నం శ్రీనివాసులు, అరుణ రఘుపతిరెడ్డి, సాయిరెడ్డి, లక్ష్మణ్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వంటావార్పు చేస్తున్న దృశ్యం

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

మూసపేట,మార్చి 03 ప్రభాతవార్త : మూసపేట మండల పరిధిలోని సంకల్‌మద్ది గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారంసర్పంచ్ దేవరకొండ స్వరూప వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని క్రమంలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఉపసర్పంచ్ కోట్లరవి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, డా. సంతోష్, గిరిజ, ఉషశ్రీ, రాణి, రాధా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

మక్తల్,మార్చి 03 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని, మోడీ ప్రభుత్వం రాకముందు రూ. 400ల ఉన్న సిలిండర్ ధర ఈ రోజు రూ.1200లకు పెరిగిందని అన్నారు. ప్రధాని నరెంద్రమోడీ మహిళలకు మహిళా దిన్సోతవం సందర్భంగా దేశ మహిళలకు ఈ సిలిండర్ ధరల పెంపును కానుకగా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

పరీక్ష కేంద్రాల వద్ద 114 సెక్షన్ విధించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలని, వైద్య అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ వాఖ అధికారులు పరీక్ష కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేవించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగ్గా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, ఫ్యాన్స్ చటాయిలెట్స్ ఏర్పాట్లు సరిగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా రెవె

ఉద్యానవన పంటలు సాగు చేస్తే రైతులకు మంచి భవిష్యత్తు ఉంది

◆ గ్రామీణ యువత ఉద్యానవన రంగంపై దృష్టి సారించాలి
◆ సేంద్రీయ ఉత్పత్తులకు మంచి మార్కెట్ కలదు
◆ హార్టికల్చర్‌వర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.బి.నీరజ ప్రభాకర్

పెద్దమందడి,మార్చి3 ప్రభాతవార్త: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు వ్యాపార ఒరవడి అలవరుచుకుని అందులో మెలుకువలు నేర్చుకుంటేనే సాగు లాభసాటిగా ఉంటుందని భారతదేశంలో ఉద్యాన రంగానికి ఉన్న అపారమైన అవకాశాల దృష్ట్యా, దేశ ఆర్థిక అభివృద్ధిలో భవిష్యత్తులో ఉద్యాన రంగానిదే కీలకపాత్రగా ఉండనుందని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డా.బి.నీరజ ప్రభాకర్ అన్నారు. వనపరినత జిల్లా మోజర్లలోని ఉద్యాన కళాశాలలో గ్రామీణ యువతకు ఉద్యాన రంగంలో వ్యాపార అవకాశాలపై నిర్వహించిన ఒకరోజు జాతీయ శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వ-తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తో కలిసి మోజర్లలోని ఉద్యాన కళాశాల నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉద్యాన రైతులు సంగటితంగా ఉండి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను అనుబంధ ఉత్పత్తులనుఒక పరిశ్రమగా ఏర్పాటుచేసుకోగలిగితే భవిష్యత్తులో మంచి లాభాలు అందుతాయని అన్నారు. సేంద్రియ కూరగా యలు, పండ్లు, దేశవాలి రకాల విత్తన ఉత్పత్తి పంటకొత అనంతరం ఉద్యాన పంటల విలువల జోడ్పిఉ, హరితగృహాల్లో అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల సాగు, తేనెటీగల పెంపకం, వర్మి కంపోస్ట్, మృత్తిక పరీక్షల్లో నైపుణ్యం సాధిస్తే వాటిని గ్రామీణ యువత ఒక పరిశ్రమగా ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉద్యాన పండ్లు, కూరగాయలపై చూపుతున్న నేపథ్యంలో ఇందుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. డ్రోట్ టెక్నాలజీ, సాయిల్ బేస్డ్ సెన్సార్ టెక్నాలజీ, ఈ మార్కెట్ లో అనుసందానమై రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకోగలిగితే గ్రామీణ వ్యవస్థ సైతం బాడుపడుతుంది, నైపుణ్యంతో కూడా ఉద్యాన విద్యను అందించడమే ధ్యేయంగా వర్సిటీలో పాఠ్యాంశాల బోధన, ప్రాక్టీకల్స్ ఉంటాయని తెలిపారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమల స్థాపనకు విద్యార్థులు మొగ్గు చూపాలని అన్నారు. టిష్యూకల్చర్ అరటి మొక్కల ఉత్పత్తిని దేశవాలి కూరగాయలలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని రైతు స్థాయిలో చేపట్టి రైతే పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చని కార్యక్రమం కోఆర్డినేటర్ మోజర్ల ఉద్యన కళాశాల అసోసియేట్ ప్రొ.డా.పిడిగం సైదయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటల ఎదుగుదలకు కావలసిన అత్యంత అనుకూల వాతావరణం, నేలలు ఇక్కడ ఉన్నాయని ఈ సంవత్సరం అంతా పని దినాలు ఆదాయంతో ఎగుమతి అవకాశాలు సైతం ఉద్యాన ఉత్పత్తులకే ఉన్నాయని అన్నారు. టిష్యూ కల్చర్ ద్వారా ఉత్పత్తి చేసిన అరటి మొక్కల ధ్రవీకరణకు తెలంగాణ రాష్ట్రంల మేలైన వాతావరణం ఉందని చాలా మంది ముందుకు వసునతన్నారని ఇంద్రప్రస్థ వర్సిటీ ప్రొ.డా.సుహేల్ ఖాన్ అన్నారు. రైతులని మార్కెట్ లో అనుసంధానం చేసేందుకు కాల్పుడి సంస్థ ముందుంటుందని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డా.వేణుమార్గం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం ప్రోత్సహించడానికి వివిధ ప్రభుత్వ పథకాలుఅందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమలశాఖ ఆఫీసర్ కె.సురేష్ అన్నారు.నాణ్యమైన నర్సరీ మొక్కల ఉత్పత్తి విధానాలపై వర్సిటీ డీన్ డా.అడప కిరణ్ కుమార్ మాట్లాడారు. ఈ జాతీయ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లా నుండి 80పైగా ఔత్సాహిక యువ రైతులు, ఉద్యాన విద్యార్థులు, పరిశోధక ప్రొఫెసర్లు, ఉద్యానశాఖ అధికారులు, బీటెక్ విద్యార్థులు, ఉద్యాన రంగ నిపుణులు, బయోటెక్నాలజీ శాస్త్రవేత్తలు, విజయపథంలో ఉన్న ప్రైవేటు సంస్థల సీఈఓ లు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. అలాగే అంటు కూరగాయల మొక్కల ఉత్పత్తి, రక్షిత కూరగాయల సాగు, విలువ ఆధారిత ఉద్యాన ఉత్పత్తుల తయారీ,వర్మికంపోస్ట్,జీవన ఎరువు లతయారీ, మృత్తిక, నీటి పరీక్షలు నీటి పరీక్షలతో పాటు ఉద్యాన రంగంలో స్టార్టప్‌లు, ఔషధ, సుగంధ ద్రవ్య మొక్కల ఆధారిత వ్యాపారం.డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలపై అభ్యర్థులకు నిపుణు లతో శిక్షణఇచ్చినట్లు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.పిడిగం సైదయ్య అన్నారు.

ఉద్యానవన పంటలు, సాగు పై బ్రోచర్ విడుదల చేస్తున్న మోజర్ల కళాశాల అధ్యాపక బృందం

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యానవన సాగుపై సూచనలు ఇస్తున్న మహిళా ప్రొఫెసర్

కూరగాయలను పరిశీలిస్తున్న యువరైతులు

అమ్మవారి పుస్తెలతాడులను ఎత్తుకెళ్లిన దొంగలు

దొంగతనానికి గురై అమ్మవారి పుస్తెలతాడు

వీవనగండ్ల,మార్చి 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సీతారామాంజనేయ దేవాలయంలో దొంగతనం జరిగింది. దినచర్యలో భాగంగా ప్రతి రోజులా శుక్రవారం ఉదయం కృష్ణయ్య చారి దేవాలయంలో దేవుడి పాటలు పెట్టడానికి దేవాలయానికి వచ్చారు. దేవాలయంలో అప్పటికే గుడి తలుపులు, తాళాలు పగలకొట్టి ఉన్నాయి. అమ్మవారి మెడలో పుస్తెలతాడు లేకపోయేసరికి ఈ విషయాన్ని వెంటనే వీవనగండ్ల మండల ఎస్సై కి అదే విధంగా పూజారికి సమాచారం చేరవేశారు. స్థానిక ఎస్ఐ రామన్‌గౌడ్ వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని దేవాలయంలోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ రప్పించి దొంగలను తొందర్లోనే గుర్తించి పట్టు కుంటామని వారు తెలిపారు.

మన్యంకొండ హుండీ ఆదాయం రూ.57.4లక్షలు

దేవరకద్ర,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.57లక్షల 4వేల 54రూపాయల ఆదాయం వచ్చింది. గురువారం ఉదయం 10గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు రాత్రి 8లకు ముగిసింది. గతనెల 24న దేవస్థానం హుండీని లెక్కించగా రూ.51.22లక్షల ఆదాయం వచ్చింది. కేవలం ఆది 6నెలల హుండీ ఆదాయం మాత్రమే. ఇదిఇలా ఉండగా మళ్ళీ హుండీని లెక్కించగా ఈ ఆదాయం రావడం విశేషం. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త ఆళహరి మధుసూధన్ కుమార్,ఈఓ శ్రీనివాసరాజు,శ్రీ మైసమ్మ దేవస్థానం కాకర్లపాడ్ ఈఓ మధనే శ్వర్‌రెడ్డి,మాజీ పాలక మండలి సభ్యులు కిన్నెరశేఖర్, శ్రీనివాసులు, వెంకటేశ్, చిన్నయ్యగౌడ్, సువర్ణ, మహాలక్ష్మీ, రాజేందర్‌రెడ్డి, పర్యవేక్షకులు నిత్యానంద చారి,ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ గోవిందరెడ్డి,చెన్నకేశవులు, రాఘవాచారి, గౌరి,రమ్య,విజయకుమార్, హనుమప్ప,రమేశ్‌బాబు, మహేశ్‌లతోపాటు సత్యసాయి సేవాట్రస్టు సిబ్బంది, ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమరచింత,మార్చి3 ప్రభాతవార్త: ప్రజలు వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండా లని అమరచింత మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య భవనం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏదైనా కుక్క కాటు వేసిన వెంటనే సబ్బుతో కడిగి శుభ్ర పరిచి వైద్యులను సంప్రదించాలని కుక్క కాటు నివారణకు రెబిన్ టీకాలు తప్పనిసరిగా వేసుకోవాలని ఆయన కోరారు. అలాగే కుక్క కాటునుండి ఎలా నివారించుకోవాలో సూచించారు. చిన్న పిల్లలు కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మెప్మా కోఆర్డినేటర్ యువరాజు, తో పాటు మహిళలు పాల్గొన్నారు.

ప్రారంభమైన క్రికెట్ పోటీలు

క్రికెట్ పోటీలు ప్రారంభంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

శ్రీరంగాపురం,మార్చి 3 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఈనెల 7వ తేదీన జరిగే శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో శ్రీరంగాపురం ప్రీమియర్ లీగ్ సీజన్ 10 క్రికెట్ పోటీలు గురువారం మండల కేంద్రంలోని ఎర్రకుంటలో ప్రారంభం కావడం జరిగింది. ఈ సీజన్ లో మొత్తం 5టీం లు పాల్గొంటాయి. మొదటి బహుమతి విజేతకు రూ.20వేలు, 2వ బహుమతి రూ.15 వేల ప్రైజ్ మనీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సింగిల్విండో చైర్మెన్ జగన్నాథం నాయుడు, ఎంపీటీసీ ఎల్లస్వామి, రగామ ఉపసర్పంచ్ చీర్ల శివ సాగర్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్, బీఎస్పీ నాయకులు రమేష్, క్రీడాకారులు గంగాధర్ యాదవ్, గుంటి వెంకటేష్,పరుశురాముడు,సలావుద్దీన్,రాఘవేంద్ర, సురేష్, గుంపరి పల్లి శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పార్టీ క్రీయాశీల సభ్యత్వ నమోదు

అచ్చంపేట, మార్చి 3 ప్రభాతవార్త: అచ్చంపేట పట్టణంలో టీడీపీ పార్టీ క్రీయాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ మోపతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో టీడీపీ పార్టీ కార్యకర్తలు, టీడీపీ పార్టీ అభిమానులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. క్రీయాశీల సభ్యత్వ నమోదు పత్రాలను మోపతయ్య అందించారు. టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదవశాత్తు రూ.2లక్షలు, ప్రమాదం అంగవైకల్యం ఏర్పడితే రూ.1లక్ష ఎక్స్‌గ్రేషియా అందుతుందన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు కాశన్న, మల్లేష్, వెంకటరమణ, ఆంజనేయులు, అల్లాజీ, ఎల్లయ్య, పాండు, రాజు తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి,మార్చి3 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు పరిధిలోని మాచర్ల, ఇందువాసి గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులలో శంకర్‌శెట్టి తండ్రి శివయ్యశెట్టికి చికిత్స నిమిత్తం రూ. 36 వేలు, అశోక్ తండ్రి చిన్న ఈరన్నకు రూ. 28 వేలు, ఇబ్రహీం తండ్రి ఎండి సహన్‌కు రూ. 28 వేలు, మోహ తాస్లిం కౌసర్ తండ్రి బంహిద్ భయ్‌కు రూ. 24 వేల చెక్కును, లక్ష్మి తండ్రి విరోభాకు చికిత్స నిమిత్తం రూ. 6,500ల చెక్కును అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చుపెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపిలు విజయ్, ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ సిద్దిరామప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలీ, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి పేద మహిళలు ఓటుతో బుద్ధి చెప్పాలి

◆ రైతు బంధు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి

ఖాళీ సిలిండర్‌లతో నిరసన వ్యక్తం చేస్తున్న పెద్దమందడి బిఆర్ఎస్ నాయకులు

పెద్దమందడి,మార్చి 3 ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెద్దఎత్తున పెంచి సామాన్య పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రంథాలయం దగ్గర ఖాళీ సిలిండర్లను ఉంచి నిరసన చేపట్టారు. పెట్రోల్, డీజిల్, సిలిండర్ల ధరలను ప్రతి నెల పెంచుతూ అటు వ్యవసాయ రంగాన్ని చిన్నభిన్నం చేసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రదాని నరేంద్రమోదీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మండల బీఆర్ఎస్ అధనయక్షుడు వేణుయాదవ్, సింగిల్‌విండో చైర్మెనఖ విష్ణు వర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ కుమార్ యాదవ్, నాయకులు పల్లె సత్యనారాయణ, కొండా రవీందర్ రెడ్డి, సురేష్, నరసింహ రెడ్డి, కురుమూర్తి, పుల్లన్నయాదవ్,మార్కెట్ డైరెక్టర్ శివశంకర్, సేనాపతి, రఘు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల కరపత్రాలు విడుదల

అమరచింత,మార్చి3 ప్రభాతవార్త: అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని మహిన్విత హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల కరపత్రాలు శుక్రవారం సమాజ్ అనంతరం జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన వెండి దర్గాతో గ్రంధోత్సవం, 11వ తేదీన చాదర్ ఊరేగింపు ఉర్సు, హైదరాబాద్ వరిచే కవ్వాలి కార్యక్రమం 12వ తేదీన కత్మేఖురాన్ పాఠేహా రాత్రి కవ్వాలి కార్యక్రమాలు ఉంటాయని వారు అన్నారు. రాజావలి దర్గా ఉత్సవాలు ప్రతి సారి మాదిరిగా ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాల నుంచి కులమతాలకు అతీతంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అన్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్లను నేటి నుంచే ముమ్మరం చేసినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ గోరితో పాటు ప్రముఖ సినీ నటులకు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులకు, ఆత్మకూరు. అమరచింత మండల ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీలరాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు అన్ని గ్రామాల వారికి ఆహ్వానాలు పంపి వారిని ఉత్సవాల్లో పాల్గొనేలా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్ మౌలిసాబ్, మౌలానా అల్తాఫ్ బేగ్, ఆఫీస్ ఫరీద్, మోజన్ గౌస్,జామియా మసీద్, రాజావలి దర్గా కమిటీ సభ్యులు మైను, రఫీ,హాసీం,తోఫిక్, మెకానిక్ సయ్యద్, కుతుబ్ పాష, సయ్యర్, మోహిన్, తాచ,మన్నన్, ఖాదిర్,అశు, ముర్షత్ మైనద్దిన్, గాజుల మైను, రాయల్‌టైలర్‌తాజు,మహ్మద్‌రఫీ, అల్తఫ్,అన్వర్,అజ్జు,బషీర్ పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు

కాశీంనగర్ గ్రామంలో పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వనపర్తి టౌన్,మార్చి3 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి మండలంలోని కాశీంనగర్ గ్రామ రైతాంగం పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు కాంగ్రెస్ పార్టీ బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కెనోల్ నుండి 2018 ఎన్నికల ముందు రైతాంగానికి పూర్తి స్థాయి పంటలకు నీళ్లు ఇప్పిస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నాక ఓడ ధాటాకా ఓడ మల్లన్న, ఓడ దాటాకా బోడమల్లన్న అన్నట్లు రైతాంగం పై స్థానిక బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అన్నారు.పోలీసులతో కేసులు పెట్టించి రైతాంగాని బయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. దానితో పాటు మోటర్లు ఎప్పుడు రిపేరు వచ్చిన చందాలు వేసుకోని అప్పులు చేసి మోటర్లు చేయించుకున్న ఫలితం లేకుండా పోయిందని కాల్వ పూడ్చుకుపోయిందనీ, రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. రాష్ట్రానికి వ్యవసాయశాఖ మంత్రిగా పని చేస్తున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలోనే రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉందని, ఒక ఎకరా పంట కూడ ఎండిన, 24గంటల కరెంట్ తో రైతులని కాపాడుకుంటామని చెప్పిన ఈ ప్రభుత్వం జిల్లా కేంద్రానికి కూత వేటులో ఉండే రైతాంగానికే ఈ పరిస్థితి ఉంటే మరి ఈ రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఒక విధంగా ఉందో అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాశీంనగర్ లో ఎండిపోతున్న పంటలకు పరిహారం ఇచ్చి, పంటలను కాపాడకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున రైతుల పక్షాన నిరసన చేస్తామని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఒక్క రైతుబంధు ఇచ్చి రుణమాఫీ చేయకుండా ఎలా పంటలు ఎండిపోయిన రైతులను కాపాడకుండా అపహస్యం చేస్తోందని, ప్రజలు మేల్కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రోహిత్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, ఓబీసీ సెల్ చైర్మెన్ బొంబాయిమన్యంకొండ,యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నరసింహ, కాశీంనగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాములు, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లది అసమర్థ పాలన...

హాత్ సే హాత్ యాత్రలో పాల్గొన్న చింతలపల్లి జగదీశ్వర్ రావు

వీపనగండ్ల,మార్చి 3 ప్రభాతవార్త: హాత్ సే హాత్ జోడో యాత్రలో బాగంగా టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు శుక్రవారం పాద యాత్ర వీపనగండ్ల మండలం కొర్లకుంట గ్రామంలో జరిగింది. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి మనిషి ని కలుస్తూ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ అసమర్థ పాలనను వివరించారు. సీజేఆర్ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సొంతింటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామని, రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. అందుకే వచ్చే 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అందరికి దళిత బంధు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కొర్లకుంట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

◆జిల్లా విద్యాశాఖ అధికారి డా. గోవిందరాజులు

తెల్కపల్లి,మార్చి 3 ప్రభాతవార్త: విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీసే విధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డా. గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెల్క పల్లి, మండల పరిధిలోని గొరెడ్డిపల్లి, పెద్దూరు ప్రాథమిక, ఉన్నత పాఠశా లలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో విద్యా ర్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో తనదైనఒక శక్తిసామర్థ్యంఉంటుందని ఉపాధ్యాయులు బోధించే సందర్భంలో విద్యార్థుల శక్తిసామర్థ్యాలు గుర్తించి వెలికతీయడమే కాకుండా అందులో వారిని మరింత ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను సూచించారు. ప్రతి విద్యార్థికి యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయాలని అప్పుడే విద్యార్థి సామర్థ్యాలు తెలుస్తుందన్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. వంట గదిని, అక్కడి పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కోడిగుడ్లను మెను ప్రకారం ఇవ్వాలన్నారు. 10వ తరగతి విద్యార్థులతో మమేకమై వారానికి ఒకసారి వారికి టెస్టులను పెడుతున్నారా, సాయంత్రం సమయంలో వారికి ప్రతిరోజు ఓ సబ్జెక్టుపై స్టడీ అవర్స్ నిర్వహిస్తూ అల్పాహారాన్ని పెడుతున్నారాలేదా అనే విషయా న్ని అక్కడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడునాయక్, ఉపాధ్యాయుల. విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, మార్చి 3 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బూతరాజు అంజయ్య ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని మాజీ ఎంపీపీ జయప్రకాష్,జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి జంగయ్య యాదవ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పెద్దులు, శ్రీనివాస్ యాదవ్, నాగేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తా

వెల్దండ, మార్చి 3 ప్రభాతవార్త: అపరిశ్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానని టీఎస్ యూటీఎఫ్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ మోడల్, కేజీబీవీ పాఠశాలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య,సభ్యులు బాలరాజు, నెహ్రూప్రసాద్,వెంకటయ్య, రవి,చంద్రశేఖర్,అమర్‌సింగ్,పాండు, నర్సింహ్మ, పుష్పలత, మంజుల, ప్రసన్నలక్ష్మితో పాటు తదితరులు ఉన్నారు.

టీడీపీ కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎ.యాదిలాల్

అండేకార్ యాదిలాల్ (అడ్వకేట్)

కల్వకుర్తి, మార్చి 3 ప్రభాతవార్త: టీడీపీ కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అండేకార్ యాదిలాల్ (అడ్వకేట్) నియమితులయ్యారు. గురువారం తెలంగాణ రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షులు కాసా

ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

దేవరకద్ర, మార్చి3 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్య క్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్య క్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రది క్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామ శ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్ని ధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకు మార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారా యణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చినమాటను నిలబెట్టుకొన్న సామాజికవేత్త

దేవరకద్ర, మార్చి 3 ప్రభాతవార్త: ఇచ్చినమాటను ఓ ప్రముఖ సామాజికవేత్త నిలబెట్టుకొన్నారు. చెప్పిన మాట ప్రకారం శుక్రవారం ఓ ఆడబిడ్డ పెళ్ళికి శుక్ర వారం రూ.లక్ష అందజేసి తమ ఉదారత్వాన్ని చాటుకొన్నారు. ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. అందరికి ఆదర్శంగా నిలిచారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవరకద్ర మండలం కౌకుంట్లలో ప్రముఖ సామాజి కవేత్త పవన్‌కుమార్‌యాదవ్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుమ్మరి నరసిం హ్మలు,లక్ష్మమ్మ దంపతుల కూతురు కృష్ణవేణి వివాహానికి లక్ష రూపా యలను ఇస్తాననిగత రెండేళ్ళ క్రితం ఆ కుటుంబానికి మాటిచ్చారు. కృష్ణవేణి తండ్రి ఇటీవల మృతిచెందారు.అయితే కృష్ణవేణి వివాహం శుక్రవారం జరి గింది. దీంతో ఇచ్చిన మాటప్రకారం ఆ వివాహానికి పవన్‌కుమార్‌యాదవ్ సూచన మేరకు పెండ్లి మండపంలోనే పెండ్లికూరుతు కృష్ణవేణికి రూ.లక్షను ఆయన సోదరుడు శేఖర్‌యాదవ్ అందజేశారు. దీంతో ఇచ్చిన మాటప్రకారం పవన్‌కుమార్‌యాదవ్ కృష్ణవేణి వివాహానికి ఆర్థికసహాయం అందజేయడంతో ఆయనకు ఆమె కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఆయ నను అభినందించారు. ఈ కార్యక్రమానికి పవన్‌కుమార్‌యాదవ్ సోదరుడు శేఖర్‌యాదవ్,కమ్మరి సంఘం అధ్యక్షుడు రాజు,ఎద్దుల శ్రీకాంత్, కృష్ణ యాదవ్,కుమ్మరి నరసింహ్మలు,గాండ్ల రమేశ్,శ్రీను ,చంద్రశేఖర్, సాయిలు, రాజులతో పాటు గ్రామపెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలి

వనపర్తి టౌన్,మార్చి3 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలంగాన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాటా ల్లడుతూ గత 8సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 5 సంవ త్సరాలుగా బదిలీలు లేదని తద్వారా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకోని పదోన్నతుల ప్రక్రియను పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పండిత, పీఈటీ, పీఎస్ హెచ్ లను మంజూరు చేసి ఈ షెడ్యూల్ లోనే పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 బాదిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, స్కావెంజర్లను నియమించా లని కోరారు. తమ సంఘం తెలంగాణ కొరకు ఏర్పడిన సంఘమని, ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని వీడి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తమ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దేవన్న గారి మల్లారెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసునతన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.బాలచెన్నయ్య, గంధం దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు నైతికత, మానవీయ విలువలు, పర్యావరణ విద్య అంశాలపై పరీక్షలు

శ్రీరంగాపురం,మార్చి 3 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో చదువుతున్న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శనివారం నైతికత, మానవీయ విలువలు, సోమవారం పర్యవరణ విద్య పరీక్షలు ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు ఈ రెండు పరీక్షలను శ్రీరంగాపురం ప్రభుత్వజూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్షలకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంవిద్యార్థులు తప్పకుండా హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

చెంచు పెంటలో నాలుగు పూరి గుడిసెలు దగ్ధం

లింగాల,మార్చి 3 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధి లోని నల్లమల అడవిలోని లోతట్టు ప్రాంతమైన రాంపూర్ చెంచుపెంటలో శుక్రవారం తెల్లవారుజామున వరుసగా నాలుగు పూరిగుడిసెలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి నాలుగు పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సర్పంచ్ బాల గురువయ్య వివరాల ప్రకారం నల్లమల లోతట్టు అడవి ప్రాంతంలోని రాంపూర్ పెంటకు చెందిన చిగుర్ల లక్ష్మయ్య, నిమ్మల పాప య్య, నిమ్మల బాలమ్మ, మిని అంగన్‌వాడి గుడిసె పూర్తిగా దగ్ధమయ్యాయి. తెల్లవారుజామున సుమారు 5 గం.ల సమయంలో గుడిసెలకు మంటలు అంటుకుని ఆ గుడిసెలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఈ ఘటనలో సుమారు విలువైన 3 సోలార్ లైట్లు, ఇంట్లోని వంట సామానులు, బీరు వాలు ఇతర సామాన్లు పూర్తిగా దగ్ధమై సుమారు 3 లక్షల వరకు నష్టం జరిగి నట్లు ఆ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన జరగడంతో ఆ కుటుంబ సభ్యులు ప్రాణాలను వారి చేతిలో పెట్టుకుని బయటపడ్డారు.

మంటలతో అయోమయంలో గిరిజనులు: నల్లమల లోతట్టు అటవి ప్రాంతం లోని రాంపూర్ చెంచుపెంటలో మొత్తం 25 కుటుంబాలు ఉన్నాయి. పూడి గుడిసెలను ఆధారంగా చేసుకుని తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఇదే నేపథ్యంలో గిరిజనుల గుడిసెలలో తరచుగా మంటలు అంటుకుని కాలి బూడిద అవుతున్నాయి. ఈ ఘటనలను చూసి ఆ గిరిజనులు అయోమ యంలో పడుతున్నారు. అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారి గుడ సెలు రెండు మూడు రోజులకు తరచుగా కాలిపోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంద. ప్రభుత్వం తమపై దయ ఉంచి తమను ఆదుకోవాలని తమకు పక్కా ఇల్లు కట్టించాలని గిరిజనులు కోరుతున్నారు.

జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

నారాయణపేట ప్రతినిధి,మార్చి 3 ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు వేగవంతం చేయాలని రోడ్లు, భవనాల ప్రభుత్వ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజు కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం విడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి మార్చి 31 వరకు అవార్డు పాస్ చేసి స్థలాన్నిజాతీయ రహదారులకుఅప్పగించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నారాయణపేటలో జాతీయ రహదారి 167కు సంబం ధించి పెద్ద చింతకుంట నుండి గుడెబల్లూరు వరకు 9 గ్రామ పంచా యతీలలో 231.16 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉందని ఇప్పటికే 59.6 హెక్టార్లలో 3జి పాస్‌చేసి పబ్లిష్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 171.81 హెక్టార్లకు మార్చి 15 వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని తెలియజేశారు. మొత్తం 231.16 హెక్టార్లు జాతీయ రహదారికి అప్పగించడం జరుగు తుందన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, డిటి బాలరాజు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసన సెగలు

● అడ్డగోలుగా వంటగ్యాస్ ధరల పెంపు ● కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలి

అలంపూర్,మార్చి 3 ప్రభాతవార్త: గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభు త్వం తీరును వ్యతిరేకిస్తూ అయిజ మున్సిపాలిటీలో కర్నూల్ రోడ్డు పెట్రోల్ బంక్ చౌరస్తా దగ్గర నిర్వహించిన నిరసన ప్రదర్శన, వంటా వార్పు, మహిళలు వినూత్న పద్ధతిలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల మీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్‌బండ వేసింది. అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు ఒక్కో సిలండర్ మీద 350 సబ్సిడి ఉండగా క్రమంగా తగ్గిస్తూ ఇప్పుడు సున్నా చేశారు. దేశం లో వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి. గ్యాస్ ధరలు రూ.400లు ఉటే అప్పటి బిజెపి నేతలు గగ్గోలు పెట్టారు. స్మృతి ఇరానీ గ్యాస్ బండతో రోడ్లమీద ధర్నా చేసింది. ఇప్పుడు అదే స్మృతి ఇరానీ కేంద్ర మంత్రిగా ఉంది. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ఉపాధి హామీ పథకంలో 30 వేల కోట్లు కోత పెట్టారన్నారు. కార్య క్రమంలో వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అజయ్ సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

దేవరకద్ర,మార్చి 3 ప్రభాతవార్త: కేంద్ర బీజేపి ప్రభుత్వం నిరుపేద,మద్య తరగతుల ప్రజల ఊసురు పోసుకొంటుందని దేవరకద్ర బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి ఆరోపించారు.ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బీఆర్ ఎస్ నాయకులు ఈ దర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్ ప్రసంగిస్తూ కేంద్ర బిజేపి ప్రభు త్వం పనితీరుపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని బిజేపి విస్మరించిందని ఆమె ఆరోపించారు.వంట గ్యాస్ ధరల ను పెంచి బిజేపి సామాన్య ప్రజల పడ్డి విరిచిందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ యంపిపి తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, మూడా సభ్యుడు కరుణంరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ వెంకటేశ్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మూన్నూరు బాల్‌రాజ్,మూడా సభ్యుడు కరుణంరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళవెంకట్రాములు,ఉప్పరిసత్యం, రంగ య్యగౌడ్,పిఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేందర్‌రెడ్డి,వీరప్పయ్య దేవ స్థానం చైర్మెన్ శివానంద్,నాయకులు బాలస్వామి,కొండ శ్రీనివాస్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు,కొండ భాస్కర్‌రెడ్డి,చల్మారెడ్డి,బాలస్వామి,సయ్యద్ గౌస్, మెడికల్‌షాపు రాము,బైండ్లరాము,రాధాకృష్ణ,జకీ,చల్మారెడ్డి,ఆల సైనికుడు హజ్జు,భార్గవ్,యుగేందర్‌రెడ్డి,నరేశ్,అంజనేయులు,గోపాల్‌లతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తి టౌన్,మార్చి 3 ప్రభాతవార్త: కేంద్ర బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచినందుకు బీఆర్ఎస్ పార్టీ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక రాజీవ్ చౌక్ చౌరస్తాలో నిరసన, రోడ్డుపై వంట వార్పు కార్యక్రమం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. అనంతరం సిలిండర్ లకు పూలమాల వేసి టెంకాయ కొట్టి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాటికి శ్రీధర్ లు మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్ పై రూ.50, కమర్షియల్‌సిలిండర్ పై రూ.350 పెంచడం దారుణమైన చర్య అని మండిపడ్డారు. మోదీ ప్రభు త్వం అడ్డగోలుగ వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుం దని వారు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులురాలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరచింత,మార్చి 3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఎమ్ జిల్లా నాయకులు బి.వెంకటేష్,సీపీఎమ్ మండలనాయకులు ఎస్.అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని సీపీఎమ్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజీల్, గ్యాస్‌సిలిండర్ ధరలు పెంచడం వల్ల పేద ప్రజలపై భారం పడుతుందని పెంచినధరలను తగ్గించాలని వారు కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల,మార్చి 3 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరల పెంపును నిరసి స్తూ వీపనగండ్ల చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ బాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ రామన్ గౌడ్ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం గ్యాస్ ధర పెంపుతో వంటింట్లో మంట అడ్డుగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని అన్నారు. పెంచిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.గ్యాస్ ధరలను పెంచి ప్రదాని నరేంద్ర మోదీ మహిళలకు చేదు బహుమతిని ఇచ్చారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్న తరుణంలో భారతదేశంలో మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనైతికంగా ఎల్పీజీ గ్యాస్ ధరలను పెంచారని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే సామాన్యుడి విరుస్తు ముఖ్యంగా మహిళలపై ఆర్థిక భారం మోపుతూ ప్రధాని నరేంద్రమోదీ సిలిండర్ ధరలను మరోసారి పెంచారని ఇది అత్యంత విచారకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 సంవత్సరంలో రూ.410 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం పెంచిన రూ.50లతో కలిపి రూ.1,115 కు చేరుకుందని ఈ ఎనిమిదేళ్ల కాలంలో దాదాపు రూ.745 సిలిండర్ ధరలు పెరిగాయని ఇది సామాన్యుల నడ్డి విరవడమే అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ముంత ఎల్లయ్య, ఎండి రజాక్, వేణుగోపాల్ రెడ్డి, ఏటూరి కురుమయ్య, మౌలాలి, సిహెచ్ సాయిబాబ, రాజు, బాలకృష్ణ, సురేష్, కురుమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగూరు, మార్చి 3 ప్రభాతవార్త: పెరిగిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా వంగూరు మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదలు కొనలేక, తినలేకుండా నిత్యావసర సరకుల ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం సంపన్నుల ప్రభుత్వమని, ఎన్నో పథకాలు పేద ప్రజలకు అన్యాయం చేసే విధంగా ప్రవేశ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేష్‌రావు, రాజేందర్‌రెడ్డి, హామీద్, పుల్లయ్య, ఎల్లగౌడ్, నాగేష్, జంగయ్య, రవి, హరినాథ్, ఉన్నారు.

అడ్డాకుల,మార్చి3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై పెనుభారం మోపుతుందని బీజేపీ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు జడ్పీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అడాడకుల మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో నిరసన చేపట్టారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ సిలిండర్ ధరలు పెంచి కేంద్రం పేదల నడ్డి విరుస్తోందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు రూ.1175 గ్యాస్ కొనడం దారు ణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ జితేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సర్పంచులు సంఘం అధ్యక్షులు జయన్నగౌడ్‌చ మండల కోఆప్షన్ కాజా గోరి, మార్కెట్ కమిటీ సభ్యులు చక్రధర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, మండల యూత్ అధ్యక్షులు బాలరాజు,వివిధ గ్రామాలఎంపీటీసీలు, వివిధ గ్రామాల అధ్య క్షులు, సింగిల్‌విండో డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్

ఊర్కొండ, మార్చి 3 ప్రభాతవార్త: మున్సిపాలిటి, గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఊర్కొండ మండలం బొమ్మరాశిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ బోయ లక్ష్మమ్మ, ఎంపీటీసీ కలిమిచెర్ల గోపాల్‌గోప్తాలు ప్రారంభించిన కంటి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరు మిగిలిపోకుండా ప్రతి ఒక్కరిని వైద్య శిబిరానికి తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించాలన్నారు. కంటి పరీక్షల విషయంలో కానీ, కంటి అద్దాల విషయంలో క్వాలిటీ కంట్రోల్ డీడియం ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. విరిగిపోయిన అద్దాలు ఉంటే పక్కకు పడేయాలని, ఎట్టి పరిస్థితుల్లోను వాటిని ఇవ్వొద్దని ఆదేశించారు. 120 మందికి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు గుర్తించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి సుధాకర్‌లాల్,సెక్రటరి వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేష్, జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గోవింద్, విజయ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

పోటీ చేయడం ఖాయం.. గెలువడం పక్కా: మాజీ మంత్రి నాగం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 3 ప్రభాతవార్త: కొం దరు రాజకీయ నేతలు ప్రజలను మోసం చేసేందుకు రాజకీయ జిమ్మిక్కులతో సర్వేల పేరుతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వెంటనే వాటిని మాను కోవాలని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడం ఖాయమని, గెలువడం పక్కా అని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు సర్వేలను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తగదని, ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే గెలుపొందిన తనకు ఎన్నికల్లో అను సరించాల్సిన వ్యూహాలపై ఎంతో పట్టు ఉందని, 15 సంవత్సరాలుగా వైద్య సేవలు, 30 సంవత్సరాలకు పైగా రాజకీయ సేవలు అందించిన తనను గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఊయ్యాలవాడ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను తప్పుద్రోవ పట్టించి మోసపు హామీలను ప్రకటించి ఎన్నికల రోజున రైతుబంధు వేయడం వల్లే తాను ఓటమి చెందానని, రాబోవు ఎన్నికల్లో తన సత్తా చాటుతానన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి అర్థం రవి, జెడ్పీటీసీ సుమిత్ర బాలయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయకులు నారాయణగౌడ్, అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

ఆధ్యాత్మికతతో శాంతియుత సమాజం సాధ్యం

- ప్రతి వ్యక్తి సేవ గుణాలను కలిగి ఉండాలి : ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు

దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

తెల్కపల్లి, మార్చి3 ప్రభాతవార్త: ఆధ్యాత్మికతతో శాంతియుత సమాజం సాధ్యమని, ప్రతి వ్యక్తి తమ తోటి వారి పట్ల సహకార గుణాలను పెంపొందించుకోవాలని ఎంపీ పోతుగంటి రాములు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యాకపరమేశ్వరి దేవాలయంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బలుస శ్రీరాములు ఆధ్వర్యంలో వేద పండితులు 3 రోజులుగా బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం గోపూజ,స్వస్తి పున్యాహవాచనములు,మాతృకపూజ, రక్షాబందన్, అంకురారోహణము,సాయంత్రం 5 గంటలకు నవగ్రహ మాతృకయోగిని అగ్రిప్రతిష్ట, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. గురు వారం ప్రాత:కాల ఆరాధనలు, నవగ్రహ మాతృక, యోగిని వాస్తు క్షేత్ర పాలక, సాయంత్రం 5 గంటలకు మూల మంత్ర హనము, క్షీరాధినము, మంత్రపుష్పము, తీర్థప్రసాదములు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు దేవతాపూజలు, బ్రహ్మశిలా సంస్కారము, రత్నాన్యాసధా మన్యాస భీజన్యాసములు, ఉదయం 8.30 గంటలకు యంత్ర ప్రతిష్టా మూర్తి విగ్రహ ప్రతిష్ట కళాన్యాసములు, శాంతి పౌష్టిక హవనములు, జయాది హోమాలు, మహాకుంభాబిషేకం, అలంకరణ, మధ్యాహ్నం 1 గంటలకు అన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు వెంకటే శ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభ పున: ప్రతిష్టా కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు,ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి,మల్లిఖార్జున సత్రం శ్రీశైలం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్